# [అ] ధర్మాసుపత్రి

టి. రాజేష్

"మావా! బేగిలే ! ఈయాలా బాగా పొద్దెక్కినది. బేగిలేచి పన్లోకెళ్ళు" తనపక్కనే ముసుగు కప్పుకుని పడుకున్న రామయ్యతో అంటూ, వేపపుల్ల తీసుకుని గుడిసె బయటకు నడిచింది సీతలు.

పదినిముషాల తరువాత మొహాన్ని పైట కొంగుతొ తుడుచుకుంటు లోపలికివచ్చిన సీతాలుకి రామయ్య ఇంకా ముసుగు తన్ని పడుకోడం ఆశ్చర్యం కలిగించింది "ఏటిమావా, ఏమైంది ఈయాల నీకు, విసుగు, కోపం మిళితమైన కంఠంతో అంటూ వెళ్ళి అతని మొహం మీదనుండి దుప్పటిని లాగివేసి, చేయిపట్టుకుని పైకిలాగడానికి ప్రయత్నిస్తు ఒక్కసారి ఆగిపోయింది. కారణం, రామయ్య వళ్ళు సలసలా మాడిపోవడమే! అప్పుడు పరిక్షగా చూసి గమనించింది. అతనిశరీరం పెనం మిద ఆవగింజలా ఒణికిపోవడాన్ని. ఒక క్షణం అచేతనురాలైనా వెంటనే కర్తవ్యం గుర్తుకువచ్చి బయటకు పరిగెత్తుకుంటూ వెళ్ళి 'ఒరేసోమిగా! బేసి బండితోలుకురా! అంటూ మరలలోపలికి పరిగెత్తింది సీతాలు

సోమయ్య సహాయంతో దగ్గరోని "ధర్మాసుపత్రి" కితీసుకెళ్ళి, గూడ్సుబండిలా పొడుగ్గా ఉన్న -క్యూ-నిపట్టించుకోకుండా ముంకెళ్ళిపోయి డాక్టరు గదిలోకి వెళ్ళిపోతున్న ఆమెను బయట కంపౌండర్ ఆపేసాడు -ఏటేటి! అలా వెళ్ళిపోతున్నావ్! ఆడ క్యూ కనబట్టల్లా వెళ్ళి చివర నుంచో అంటూతోసేసాడు. అతనితో వాదించడానికి ఇది సమయంకాదని సీతాలులైను చివర నుంచుంది.

తనవంతు వచ్చేసరికి సుమారు గంటపట్టింది. అప్పటికే రామయ్య పరిస్థితి మరీ విషమించింది. నెమ్మదిగా తన భుజాలమీద అతని చేతుల్ని వేసుకుని డాక్టరు గదిలోకి వెళ్ళింది.

"ఏటి జబ్బు?-డాక్టరు ప్రశ్న

జరం బాబు!వళ్ళు కాలిపోతుంది. ధర్మామీటరుతో పరీక్షించినడాక్టరు మొహంలో రంగులు మారడాన్ని స్పష్టంగా గమనించింది."ఏమైంది బాబు అంటూ ఎంతఅడుగుతున్నా జవాబు చెప్పకుండా పావుగంట సేపు రకరకాల పరీక్షలు చేసి "మిలాటోళ్ళతో ఇదేచావు, ముది రేదాకాఉంటారు.అప్పుడు తీసు కొచ్చి లబోదిబో మంటారు. ఈడికి ఫ్లు వచ్చింది. యంటనే మందులు వాడకపోతే పోతాడు. అంటూ కొన్ని మందుల్ని రాసి చ్చాడు.

రామయ్య మీద గుండెల్లో దాచుకున్నప్రేమంతా కన్నీళ్ళ రూపంలో బయటకు వస్తుంటే, రామయ్యను జాగ్రత్తగా పట్టుకుని గదిబయటకు వచ్చింది.తన కుడి చేత్తోపట్టుకున్న పదిరూపాయల నోటు ఎవరో లాక్కున్నట్టిపక్క కిచూసిన సీతాలుకి వంకరగా నవ్వుతున్న కాంపోండర్ కనిపిం చాడు.ఏటి బాబు డబ్బుతీసు కున్నా?ఇది ధర్మాసుపత్రి కదా ఆశ్చర్యంగా ప్రశ్నిస్తున్న ఆమె తో ఏది ధర్మాసుపత్రా?అలుతే ఏటి!మాకు కూడక్కర్లేదా? యెళ్ళెళ్ళు!అంటుపక్కకెళ్ళిపోతు కాంపోండర్ని కాళ్ళవేళ్ళ పడ్డా లాభం లేకపోయింది.

ఒకపక్క కళ్ళలోనుండి కన్నీ ళ్ళు ఉప్పొంగుతుండగా సీతాలు అతన్ని తీసుకుని గుడిసెకు వెళ్ళి మరలా తన తండ్రి సహజంగా ఎప్పుడు ఉండే సారాకొట్టుకు వెళ్ళింది.

ఏటి డబ్బులు కాయాలా! లేపోతే నీమావ పోతాడా!పోనియే ఒకడి బరువన్నతగ్గుది. డోసుఎ క్కు ఏమాట్లాడుతున్నాడో తెలి యని తండ్రిని ఎంత ప్రాదేయ పడినలాభం లేకపోయింది.మరలా గుడిసెకు పరిగెత్తింది సీతాలు

ఏటిసేయ మంటావు మావా నన్ను, ఏటి సేయమంటావు నన్నిప్పుడుఎంత ఆపుకుందా మన్న దాగని కన్నీళు ,అతని మొహం మీద పడుతున్నా ఉలి క్కి పడని రామయ్యని కీడు శంకి స్తున్న మనసుతో చూసిందిసీతాలు ఎందుకో మరాలా అనుమాన మొచ్చి ముక్కుదగ్గరవేలు పెట్టి చూసింది,అంతే మావా అంటూ ఆమె పెట్టిన కేకకు కాలం ఒక క్షణం ఆగిపోయింది.

ఓసేసీతాలు కాసింత గంజియ్యే తూలుకుంటూ వచ్చి బయట అరుగుమీద కూర్చున్న సీతాలు తండ్రి ఎంతసేపైనా లోపలినుండి జవాబు రాకపోవడంతో లోపలికి వెళ్ళిచూసాడు. వెల్లకిలా పడుకున్న రామయ్య అతని గుండెలపైతల పెట్టిసీతాలు ఉండటం చూసి పరిస్థి అర్ధం చేసుకున్నాడు. తానెంత మూర్ఖుడో అర్ధమయ్యేసరికి అతని కళ్ళలో నుండి కూడా కన్నీళ్ళు ఆకన్నీ సీతాలు మొహం మీద రూపాయి కాసంత ఉన్న బొట్టును చెరిపేసింది. ★

★
★★★
★


స్థాపితం_1966 ఫోన్ : 7647

# వాణీ విద్యాలయం

అన్నదాన సమాజంరోడ్డు, దుర్గా అగ్రహారం

## విజయవాడ-2

కె.జి. నుండి 10వ తరగతి

## పునః ప్రారంభం 8–6–1989

★ 7,10 తరగతులలో అత్యుత్తమ ఫలితములు సాధించుటలో పేరొందిన సంస్థ.

★ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే సమర్ధవంతమైన విద్యాబోధన

★ వ్యాన్ రిక్షా సౌకర్యముకలదు.

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

హెడ్ మిస్ట్రెస్ — శ్రీ ఎ. ధనలక్ష్మి, B.A (B.Ed.

ప్రిన్సిపాల్ — శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, (M.A.litt)B.Com.M.Ed.